www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 19 అక్టోబర్ 2025

5

కాకినాడ

చెకుముకి సైన్స్ సంబరాలు ప్రారంభం

ప్రజాశక్తి - గొల్లప్రోలు

సైన్స్ పరీక్షలో పాల్గొన్న విద్యార్థులు

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలో చెకుముకి సైన్స్ పాఠశాల స్థాయిలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థులు పాల్గొన్నారు. సుమారు 800 మంది విద్యార్థులు చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో పాల్గొన్నారని మండల కన్వీనర్ అనిశెట్టి సీతారామరాజు తెలిపారు. ఈ సందర్భంగా జెవివి మండల అధ్యక్షుడు ఏలేటి నానిబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలకు చెందిన హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చేయి తడపాల్సిందే..!

- షాపుల్లో నిబంధనలు తప్పనిసరి
- లైసెన్సులున్నా ముడుపులు మామూలే
- వేలల్లో సమర్పించుకుంటున్న వ్యాపారులు
- వినియోగదారులపై తప్పని అదనపు భారం

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

దీపావళి నేపథ్యంలో బాణసంచా దుకాణాల ఏర్పాటు పేరుతో కొందరు దందా నడుపుతున్నారు. దుకాణాలు పెట్టాలంటే వివిధ శాఖల అధికారుల జేబులు తడపాల్సి వస్తుందంటూ వ్యాపారులు గగ్గోలు పెడుతున్నారు. షాపులను ఏర్పాటు చేసేందుకు అధికారులు సవాలక్ష నిబంధనలు విధించారు. వాస్తవానికి ఈ నిబంధనలు ఉండాలి. లేకపోతే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అయితే ఆ నిబంధనల పేరుతోనే కొందరు దందాను సాగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా లైసెన్సులు జారీ చేయాలంటే కొన్ని శాఖల సిబ్బందికి సొమ్ములు సమర్పించుకోవాల్సిందే. దీపావళికి ముందు రెండు, మూడు రోజులపాటు బాణాసంచాను విక్రయించేందుకు అధికారులు తాత్కాలిక లైసెన్సులను ప్రతి ఏడాది మంజూరు చేస్తారు. ఇందుకోసం ప్రభుత్వం కొన్ని నిబంధనలను జారీ చేసింది. ఆ నిబంధనలకు లోబడి అధికారులు సైతం తాత్కాలిక అనుమతులు ఇవ్వడం పరిపాటే. ఆ నిబంధనలను అడ్డుపెట్టుకుని కొందరు అధికారులు అందినకాడికి దండుకునే పనిలో నిమగ్నమవుతున్నారు. అనుమతి ఇవ్వాలంటే ఇంత ముడుపులు అంటూ వసూలు చేస్తున్నారు.

జిల్లాలోని కాకినాడ మెక్లారిన్ హైస్కూలు ప్రాంగణంలో సుమారు 100 షాపులు, జెఎన్‌టియుకె ఎదురుగా 10 షాపులు, డిసిసిబి ద్వారా ప్రభుత్వ నిర్వహించే షాపులు మరో 5, పిఠాపురం, సామర్లకోట, పెద్దాపురం, తుని ఇలా ఒక్కొక్క మున్సిపాలిటీలో 20 నుంచి 30 షాపులు, గొల్లప్రోలు, ఏలేశ్వరం నగర పంచాయతీల్లో 20 షాపులు చొప్పున అలాగే రూరల్ ఏరియాల్లో మరో 20 నుంచి 25 షాపులు, మండల కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లో 20 వరకూ దీపావళి

పిఠాపురం శివారులో ఏర్పాటు చేస్తున్న బాణసంచా దుకాణాలు

బాణసంచా దుకాణాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇలా జిల్లా వ్యాప్తంగా 500 పైనే విక్రయ షాపులు ఏర్పాటవుతున్నాయి. వీటికి రెండు నుంచి 3 రోజుల పాటు అధికారులు తాత్కాలిక లైసెన్సులు జారీ చేశారు.

మామూళ్ల జోరు

ఈ నెల 20న జరిగే దీపావళి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన ఒక్కో షాపుకు రూ.50 నుంచి రూ.లక్ష వరకూ అధికారులకు మామూళ్లు సమర్పించుకోవాల్సి వస్తుందని పేరు తెలిపేందుకు ఇష్టం లేని కొందరు విక్రయదారులు వాపోతున్నారు. పోలీస్ శాఖకు రూ.15 వేలు, అగ్నిమాపక శాఖకు రూ.15 వేలు, రెవెన్యూ సిబ్బందికి రూ.10 వేలు తీసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని రూరల్ ప్రాంతాల్లో ఆయా శాఖల సిబ్బంది రూ.10 వేలు చొప్పున వసూలు చేశారని సమాచారం. ఇంతే కాకుండా స్థానిక అధికార పార్టీ నేతలకు పెద్ద మొత్తంలో ఆమ్యామ్యాలు సమర్పించుకోవాల్సి వస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాకుండా టెంట్లు, షాపుల ఏర్పాటు, జనరేటర్, దుకాణాలు ఏర్పాటు చేసుకునే స్థలం అద్దె, బాట పనుల కోసం ఒక్కో దుకాణానికి రూ.40 నుంచి రూ.50 వేలు కొందరు మధ్య వర్తులు వసూలు చేస్తున్నారు. ఇందులో అధికార పార్టీలోని కొందరు నేతలకు వాటాలు వెళుతున్నాయని సమాచారం. ఇలా ఒక్కో బాణసంచా షాపు ఏర్పాటుకి రూ.80 వేలు నుంచి రూ.లక్ష పైనే అదనపు సొమ్ము మామూళ్ల కోసం ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని షాపుల యజమానులు వాపోతున్నారు. కాకినాడలో ఓ అధికార పార్టీ నేత బాణసంచా షాపుల అనుమతి పేరుతో దందా సాగిస్తున్నారని ఇటీవల ప్రచారం సాగింది. వ్యాపారానికి వ్యాపార అనుమతులు, ఏర్పాట్లన్నీ దీపావళి వర్తక సంఘం ద్వారా జరగాలి. కానీ ఆ అధికార పార్టీ నేత ఒక్కో షాపు ఏర్పాటుకు రూ.50 వేలు వసూలు చేశారనే ప్రచారం సాగింది. ఓ ప్రయివేటు లాడ్జిలో లాటరీ తీసి ముందు వరుసలో దుకాణాలు వచ్చినవారు మరో రూ.15వేలు అదనంగా కట్టాలని డిమాండ్ చేసినట్టు తెలిసింది. ఇలా పలు చోట్ల ఈ దందా సాగుతోంది.

పట్టని నిబంధనలు

విక్రయాలు జరిగే దుకాణాలను ఏర్పాటు చేసేందుకు పలు నిబంధనలు ఉన్నాయి. జన సంచారం, పాఠశాలలు, ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్న ప్రదేశాలలో ఏర్పాటు చేయకూడదు. దీంతో జన సంచారం తక్కువగా ఉన్న ప్రదేశాలను గుర్తించి ఈసారి అధికారులు అనుమతులు ఇచ్చారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలంలో జరిగిన సంఘటన నేపథ్యంలో ఈసారి నిబంధనలను మరింత కఠినతరం చేశారు. ఇంతవరకు బాగానే ఉంది. కానీ కొన్ని ప్రాంతాల్లో బాణసంచా దుకాణాల వద్ద ఎటువంటి నిబంధనలు పాటించడం లేదని విమర్శలు ప్రతిసారీ వినిపిస్తున్నాయి. నీరు, ఇసుక, అగ్నిమాపక నియంత్రణ రసాయనాలు కచ్చితంగా ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ మొక్కుబడి తంతుగా కొన్నిచోట్ల ఏర్పాటు చేస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో నిబంధనలు పాటించేలా అధికారులు కచ్చితంగా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

వినియోగదారులపై అదనపు భారం

దీపావళి బాణసంచా విక్రయదారులు సామాగ్రిని అధిక ధరలకు విక్రయిస్తున్నారు. రూ.1000 విలువ చేసే సామాగ్రిని రూ.2 నుంచి రూ.3 వేల అదనంగా వసూలు చేస్తున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ధరల నియంత్రణపై, నిబంధనల పాటించని బాణసంచా దుకాణాల యజమానులపైనా అధికారులు ఎవరూ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం లేదని విమర్శలు వినియోగదారుల నుంచి ఎక్కువగానే వినిపిస్తున్నాయి. దీంతో పేద, మధ్యతరగతి వర్గాలపై అదనపు భారం తప్పడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధరల నియంత్రణపై చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



పిఠాపురంలో జరిగిన మహాసభలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషబాబ్జి

విజయవంతంగా సిఐటియు మండల మహాసభలు

జిల్లాలోని పలు మండలాలకు చెందిన సిఐటియు మహాసభలు శనివారం విజయవంతంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా మండలాలకు నూతన కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి.

ప్రజాశక్తి - యంత్రాంగం

పిఠాపురం స్థానిక బైపాస్ రోడ్డులోని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో కరణం విశ్వనాథం అధ్యక్షతన సిఐటియు మండల మహాసభ జరిగింది. ఈ మహాసభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషబాబ్జి పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా గత ప్రభుత్వం చేసిన తప్పులనే నేటి కూటమి ప్రభుత్వం చేస్తుందన్నారు. 10 గంటల పని విధానాన్ని తీసుకొచ్చి కార్మికులపై పని భారాన్ని మరింతగా పెంచుతుందన్నారు. ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న స్కీమ్ వర్కర్లకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వేతనాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం సిఐటియు మండల కమిటీ కన్వీనర్‌గా కుంచె చిన్న, కో కన్వీనర్లుగా జి.వీరబాబు, విజయ శాంత, ఎం.పద్మావతి, పప్పుల వీరబాబు, ఎ.లోవ రాజు, పి.సూర్యచక్రం, అప్పన్నబాబు, డి.సత్య నారాయణ, సభ్యులుగా ఎం.సూరిబాబు, దుర్గ, సుజాత, గోవిందు, డి.నాగేశ్వరరావు, మోహనా చార్యులు మణికంఠ, వి.సూర్యనారాయణ, గోపాలకృష్ణ ఎన్నిక య్యారు. ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు, యు.కొత్తపల్లి మండలాల సిఐటియు కార్యదర్శులు ఒ.నందీశ్వర రావు, కె.సత్యనారాయణ, సిఐటియు అనుబంధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. **కాకినాడ** స్థానిక సిఐటియు కార్యా లయంలో నగర సిఐటియు మహాసభ గొల్లపల్లి రమణమ్మ, దుంపల ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు పలివెల వీరబాబు, మేడిశెట్టి వెంకట రమణ మాట్లాడారు. అనంతరం నూతన కమిటీ కన్వీనర్‌గా మలకా వెంకటరమణ, కో కన్వీనర్లుగా పలివెల వీరబాబు, మేడిశెట్టి వెంకటరమణ, దుంపల ప్రసాద్, జి రమణమ్మ, భారతీప్రియ, ఎం.విజయ, కమిటీ సభ్యులుగా ఎంకె.జ్యోతి, రామలక్ష్మి, అనపర్తి ఏడుకొండలు, వర్మ, వెంకటేష్, గంగాధర్, ప్రకాష్, వెంకటేష్, సోమరాజు, వి.శ్రీను, సూర్యారావు, బివి రమణ, రమేష్, కాశి, వీరబాబు, కో సభ్యులతో 30 మందితో కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ సమావేశంలో వివిధ సిఐటియు అనుబంధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. **గండేపల్లి** స్థానిక సిఐటియు కార్యాలయంలో సిఐటియు మండల మహాసభ వై.శ్రీనివాసరెడ్డి అధ్యక్షన జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఇ.చంద్రావతి పాల్గొని మాట్లాడారు. అనంతరం మండల కన్వీనర్‌గా నొక్కు లలిత, కో కన్వీనర్‌గా వై.శ్రీనివాసరెడ్డి, కమిటీ సభ్యులుగా కె.శాంతి, సిహెచ్.దేవి, విష్ణులక్ష్మి, జ్యోతి, జి.శ్రీహరి, ఎన్.సత్య నారాయణ, లక్ష్మణ్, రాజేశ్వరి, అమ్మాణి, కృష్ణవేణి, శ్రీనివాస్, వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు. **ప్రత్తిపాడు** స్థానిక లయన్స్ క్లబ్ ప్రాంగణంలో మండల మహాసభ జరిగింది. ఈ సందర్భంగా సీతారాం ఏచూరి చిత్రపటానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్ పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మండల కన్వీనర్‌గా రొంగల ఈశ్వరరావు, కో కన్వీనర్లుగా టి.నాగ సత్యవతి, నిట్ల శ్రీను, శీరం సత్తిబాబు, అల్లాడి లక్ష్మి, సిహెచ్. సత్యవతి, ఎ.అనంతలక్ష్మి, పి.వరలక్ష్మి, పొసపల్లి రమణ, గంజి కామేశ్వరరావు, మంగ, భవాని, సత్యవతి, కో.ఆప్షన్ నలుగురు సభ్యులతో 17 మందితో నూతన కమిటీ ఎన్నికైంది.

వసతి గృహాల్లో సౌకర్యాలు మెరుగు పరచాలి

ప్రజాశక్తి - కాకినాడ

సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు మెరుగుపరచాలని సిపిఎం సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు, నగర కమిటీ సభ్యుడు కె.సత్తిరాజు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇటీవల సిపిఎం బృందం నగరంలోని పలు సంక్షేమ వసతి గృహాలను సందర్శించినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంక్షేమం, అభివృద్ధి జతగా ముందుకు సాగుతామని ప్రకటనలు చేశారన్నారు. కానీ ఆచరణలో సంక్షేమ హాస్టళ్లలో పరిస్థితులు దయనీయంగా ఉన్నాయన్నారు. నగరంలో సోషల్ వెల్ఫేర్ 12, బిసి వెల్ఫేర్ 8, ట్రైబల్ వెల్ఫేర్ 2 హాస్టల్స్ ఉన్నాయన్నారు. సగం హాస్టల్స్‌కు సొంత భవనాలు లేవన్నారు. విద్యార్థుల సంఖ్యకు తగిన విధంగా టాయిలెట్స్ ఉండడం లేదని, ఉన్న టాయిలెట్స్ ఎప్పటికప్పుడు శుభ్రం చేసేందుకు తగిన ఏర్పాట్లు లేవన్నారు. విద్యార్థుల మెనూ ఛార్జీలు రూ.37, రూ.48, రూ.53 గా ఉన్నాయన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచాలన్నారు. అలాగే కాస్మోటిక్ ఛార్జీలను పెంపుదల చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సంక్షేమ హాస్టళ్లలో సౌకర్యాలు మెరుగుపరచడానికి తగిన విధంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు మలకా వెంకటరమణ, మేడిశెట్టి వెంకటరమణ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రామస్వామి

ఇబ్బందులు లేకుండా చర్యలు

ప్రజాశక్తి - సామర్లకోట

ఈనెల 22వ తేదీ నుంచి భీమేశ్వర ఆలయంలో జరిగే కార్తీక మాస ఉత్సవాలకు వచ్చే యాత్రికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి అన్నారు. శనివారం స్థానిక భీమేశ్వర ఆలయంలో కార్తీక మాస ఉత్సవాల ఏర్పాట్లపై తహశీల్దార్ కె.చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతన పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాస పూజలకు దేశ నలుమూలల నుంచి యాత్రికులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉందన్నారు. వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారుఉ. ఎంతో అనుభవం కలిగిన ఆలయ ఛైర్మన్ కంటే జగదీశ్ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు. ఆలయం వద్ద క్యూ లైన్‌లు, మంచినీరు, అన్నదానం, ప్రసాదాల పంపిణీ, స్వామివారి, అమ్మవారి దర్శనాలకు ఏర్పాట్లు, యాత్రికుల స్నానాలకు ఏర్పాటు, కార్తీక పౌర్ణమి, తెప్పోత్సవం ఏర్పాట్లపై చర్చించారు. ఈ సమావేశంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి బళ్ళ నీల కంఠం, ధర్మకర్తల మండలి ఛైర్మన్ కంటే జగదీశ్ మోహన్, మున్సిపల్ కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య, ఎస్ఐ మూర్తి, ట్రాన్స్‌కో ఎఇ నాగేశ్వరరావు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, కూటమి పార్టీల నాయకులు బడుగు శ్రీకాంత్, అడబాల కుమారస్వామి, బలుసు వాసు, తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్య ప్రయివేటీకరణ తగదు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రయివేటీకరణ తగదని జై భీమ్‌రావు భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రావణ్‌కుమార్ అన్నారు. శనివారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో న్యాయవాది జగ్గారపు మల్లికార్జున అధ్యక్షతన ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణపై మేథో మదన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక హాస్పటల్ నిర్మాణం చేయాలంటే రూ.50 నుంచి 60 కోట్లు అవసరం అవుతుందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం ఆ డబ్బును సైతం ఖర్చు చేయలేమన్నట్లు ప్రయివేటీకరణకు పూనుకుంటుందన్నారు. తద్వారా బహుజనులు, పేద, మధ్యతరగతి, మైనారిటీలకు వైద్య విద్యను దూరం చేయాలనే ఆలోచనతో కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. పిపిపి విధానం అంటే కూటమి ప్రభుత్వానికి పూర్తి అవగాహన లేదని, ప్రభుత్వ వైద్య విద్యను కేవలం బినామీలకు దోచిపెట్టడానికే ఈ విధానాన్ని సిఎం చంద్రబాబు, డిసిఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేష్ ఆరాటపడుతున్నారన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ

అభివాదం చేస్తున్న వివిధ పార్టీల నాయకులు

కనుక చేస్తే పేద, మధ్యతరగతి వర్గాల విద్యార్థులు వైద్య విద్యకు దూరం అయ్యే పరిస్థితి తప్పదన్నారు. మాజీ సిఎం జగన్ 17 మెడికల్ కాలేజీలను తీసుకొచ్చి రూ.5,600 కోట్లు బడ్జెట్లో వచ్చించారని గుర్తు చేశారు. మిగిలిన రూ.3 వేల కోట్లను కూటమి ప్రభుత్వం కేటాయించలేక ప్రయివేటీకరణ చేస్తుందని విమర్శించారు. సంవత్సరానికి రూ.1000 కోట్లు చొప్పున బడ్జెట్లో కేటాయించినా మూడు సంవత్సరాలలో 17 మెడికల్ కాలేజీలు పూర్తవుతాయని, ఈ మాత్రం అవగాహన లేకుండా సిఎం, డిసిఎంలు ఉండటం సిగ్గుచేటన్నారు. 33 సంవత్సరాల లీజుకు ఇచ్చిన పిపిపి విధానం వల్ల రూ.వేల కోట్లు ధనార్జన చేయడం జరుగుతుందన్నారు. పిపిపి విధానంలో చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేష్ బినామీలు మాత్రమే ఉన్నారని ఆరోపించారు.మాజీ మంత్రి కురసాల కన్నబాబు మాట్లాడుతూ ప్రజల పట్ల బాధ్యత లేకుండా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. గత 15 రోజులుగా డాక్టర్లు సమ్మె చేస్తుంటే కనీసం వారిని పిలిచి మాట్లాడలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. మాజీ ఎంపీ వంగా గీత మాట్లాడుతూ రైతుల వ్యతిరేక చట్టాల కోసం పోరాటం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచిందని, ప్రభుత్వ వైద్య విద్యను కాపాడుకునేందుకు అటువంటి పోరాటం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి జె.వెంకటేశ్వర్లు, జై భీమ్‌రావు భారత్ పార్టీ పార్లమెంట్ ఇన్‌ఛార్జ్ ఏనుగుపల్లి కృష్ణ, అర్బన్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గింజల చక్రవర్తి, న్యాయవాదులు దాడిశెట్టి వీరబాబు, గుగ్గిలపు హరీష్, డాక్టర్ భానుమతి, పృథ్వీ, శ్రీనివాస్, వైసిపి మహిళా నాయకులు రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, కృష్ణప్రియ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.సూరిబాబు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతుల పుట్టినరోజు వేడుక

ప్రజాశక్తి - గండేపల్లి

టిటిడి పాలకవర్గ సభ్యులు, ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం మండలంలోని పరిణయ ఫంక్షన్ హాల్‌లో టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఎంపి తంగేళ్ల ఉదయశ్రీనివాస్, ఎంఎల్ఎలు వరుపుల సత్యప్రభ, యనమల దివ్య, వనమాడి కొండబాబు, వేగుళ్ళ జోగేశ్వరరావు, పంతం నానాజీ, అయితాబత్తుల ఆనందరావు, ఎంఎల్‌సిలు పేరాబత్తుల రాజశేఖర్, అనంతబాబు, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు, రూడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, మాజీ ఎంఎల్ఎ వరుపుల సుబ్బారావు, టిడిపి నాయకులు మెట్ల రమణబాబు, గుణ్ణం చంద్రమౌళి, గన్ని కృష్ణ, జనసేన నాయకులు తుమ్మలపల్లి రమేష్ పాల్గొని నెహ్రూకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గానికి చెందిన నాయకులు ఎస్‌విఎస్. అప్పలరాజు, కోర్పు లచ్చయ్యదొర, అడపా భరత్, జీను మణిబాబు, రాష్ట్ర డైరెక్టర్లు, వివిధ ప్రాజెక్ట్ ఛైర్మన్లు, సొసైటీ ఛైర్మన్లు సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

టిటిడి పాలకమండల సభ్యులు, ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా తీసుకొచ్చిన

జ్యోతుల దంపతులను సత్కరిస్తున్న అభిమానులు

ప్రజాశక్తి ప్రత్యేక సంచికను ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాశక్తి పత్రిక పార్టీలకు అతీతంగా నిజాన్ని నిర్భయంగా వెలుగులోకి తెస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్‌ఛార్జ్ ఇసాక్, ప్రజాశక్తి విలేకరులు తణుకు రామచంద్రరావు, అడపా శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతి : పలువురి సంతాపం

ప్రజాశక్తి - రౌతులపూడి

రౌతులపూడి గ్రామ మాజీ సర్పంచ్ వాసిరెడ్డి దేవుళు (81) శనివారం మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ ముద్రగడ గిరిబాబు సందర్శించి నివాళులర్పించారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులతోపాటు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి జమీల్‌ను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆయన పాడెను భుజానికి ఎత్తుకున్నారు. ఆయన సర్పంచిగా పనిచేసిన కాలంలో గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను నెమర వేసుకున్నారు. రాజకీయాలకు అతీతంగా పలువురు ఆయన మృతదేహాన్ని సందర్శించారు.

చిన్నారులకు టీకాలు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోని కొడవలి గ్రామంలో పిహెచ్‌సి వైద్యులు తల్లి బిడ్డ సంరక్షణలో భాగంగా చిన్నారులకు కిల్లర్ డిసీస్ సోకకుండా టీకాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శిశువు రక్షణ, సీజనల్ వ్యాధులు చోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తల్లులకు వైద్యులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు అహ్మద్ బాషా, షేక్ రజూమ్ బి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్‌టిఐ వింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా శివకుమార్

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మండలంలోని లంపకలోవ గ్రామానికి చెందిన న్యాయవాది లింగంపల్లి బికె.శివకుమార్ వైసిపి ఆర్‌టిఐ వింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. తనపై నమ్మకంతో జిల్లా స్థాయి పదవిలో నియమించిన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ముద్రగడ గిరిబాబుకు రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

పూర్వవిద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాల 1990-95 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం కార్యక్రమం శనివారం జరిగింది. విద్యాబుద్ధులు నేర్పిన ప్రస్తుత ఉపాధ్యాయులు ఎన్.తిరుపతిరావు, ఎస్.జహారుద్దీన్, ఐఎల్ఎం.రాజులను గ్రామంలో పూలరథంపై బాణసంచా కాలుస్తూ ఊరేగించారు. వారిని ఘనంగా సత్కరించి గురు భక్తిని చాటుకున్నారు. ఎల్లపు వీరభద్రరావు, సురేంద్ర, రేణుక ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు కుటుంబ సమేతంగా ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు.

ఆలయ భూముల స్వాధీనం

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

మండలంలోని గోర్స గ్రామంలో దేవాదాయశాఖకు చెందిన సీతారామస్వామి ఆలయ భూములను అధికారులు పోలీసు బందోబస్తు మధ్య స్వాధీనం చేసుకున్నారు. ఆలయానికి చెందిన 19.92 ఎకరాల భూమి కబ్జాకు గురయింది. ఎన్నికల సమయంలో పవన్ కల్యాణ్ దృష్టికి స్థానికులు భూమి కబ్జా అంశాన్ని తీసుకెళ్లడంతో ఆ భూమిని దేవాలయానికి అప్పగించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో శనివారం ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు, పాడా పీడీ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు మధ్య ఆలయానికి చెందిన భూముల చుట్టూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఆ భూమిని ఆలయ ఇఒ ధనలక్ష్మికి అప్పగించారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - సామర్లకోట

ప్రింటెడ్ సారీ డిజైనింగ్‌లో ఇచ్చిన శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని భీమేశ్వర లైన్స్ క్లబ్ అధ్యక్షులు అమలకంటి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. గత రెండు రోజులుగా స్థానిక శ్రీ భీమేశ్వర లైన్స్ క్లబ్ భవనంలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణా తరగతులు శనివారం సాయంత్రం ముగిశాయి. 190 మంది మహిళలు ప్రింటెడ్ సారీ డిజైనింగ్‌లో శిక్షణ పొందారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్లు బి.జ్యోతి, వై.మాధవి, లయన్స్ క్లబ్ సభ్యులు ఏలేటి రమేష్, బుర్రె కృష్ణమోహన్, చిత్తులూరి రాజా, మేకా శ్రీను, మాజేటి కృష్ణ, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

వైసిపి లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షునిగా బత్తుల

ప్రజాశక్తి - శంఖవరం

వైసిపి లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యాక్షునిగా న్యాయవాది బత్తుల రవికుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవకాశం ఇచ్చిన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ముద్రగడ గిరిబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

కార్టూ'నిజం'

మోడీ పాలనలో రాజ్యాంగానికి తూట్లు

ప్రజాశక్తి - తాళ్లరేవు

మోడీ పాలనలో రాజ్యాంగానికి తూట్లు పడుతున్నాయని పలువురు నాయకులు అన్నారు. శనివారం స్థానిక అంబేద్కర్ భవనంలో దళిత నాయకులు, విశ్వజన కళామండలి రాష్ట్ర అధ్యక్షులు వడ్డి ఏడుకొండలు సంస్మరణ సభ ఎండియు డబ్ల్యూఎ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కుసుమ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. తొలుత ఏడుకొండలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భం గా జడ్‌పి మాజీ ఛైర్మన్ దున్న జనార్దనరావు, ప్రజా సంఘాల నాయకులు కెఎస్. శ్రీనివాస్, టి.ఈశ్వరరావు, వి.రాజబాబు మాట్లాడారు. మోడీ 11 ఏళ్ల పాలనలో ఒక్క ప్రభుత్వ రంగ సంస్థ నెలకొల్ప కపోగా ఉన్న సంస్థలను ప్రయివేటు వ్యక్తులకు ధారతత్తం చేసి దళితులకు అన్యాయం

నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

చేశారన్నారు. నేడు రాజ్యాంగం ప్రమాదంలో పడిందని దానిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత దళిత ప్రజా ఉద్య మాలపై ఉందని పిలుపునిచ్చారు. తన జీవితాంతం దళిత ఉద్యమాల కోసం పనిచేసిన ఏడుకొండలకు అదే మనం ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డి గిరిబాబు, కె.శివన్నా రాయణ, వి.వెంకటేశ్వరరావు, జె. ప్రసాద్‌బాబు, దడాల జగదీష్ పాల్గొన్నారు.

చెకుముకి పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - రౌతులపూడి

చెకుముకి సైన్స్ సంబరాలు 2025 పోస్టర్‌ను ఎంఇఒ సతీష్‌బాబు, ఉప విద్యాశాఖ అధికారి గాడి కొండబాబు ఆవిష్కరించారు. శనివారం స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షు లు కొరప్రోలు హరిబాబు మాట్లాడారు. జెవివి ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్తిబాబు, బాలాజీ, అప్పారావు పాల్గొన్నారు.

టీచర్ కుటుంబానికి యుటిఎఫ్ సాయం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

రూరల్ మండలం కొవ్వాడ ప్రాథమిక పాఠశాలలో టీచర్‌గా పని చేస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గుత్తుల గంగాభవాని కుటుంబానికి యుటిఎఫ్ అండగా నిలిచింది. యుటిఎఫ్ నిర్వహిస్తున్న ది.గోదావరి యుటిఎఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా రూ.3 లక్షల చెక్కును శనివారం ఎంఇఒ శ్రీనివాస్‌కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ పథకం ప్రధాన కార్యదర్శి ఎన్.గోవిందరాజులు, ఐక్య ఉపాధ్యాయ పత్రిక జిల్లా బాధ్యులు పి.గిరిధర్‌గోపాల్‌రావు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డి.దుర్గాదేవి, రూరల్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆవాల హరి, కె.నాగరాజు, ఇంద్రపాలెం కాంప్లెక్స్ సెక్రెటరీ శ్రీనివాస్, కొవ్వాడ జిహెచ్ఎం సుగంధి, ఇంద్రపాలెం జిహెచ్ఎం ఐజాక్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రతి మహిళా చట్టాలపై అవగాహనను పెంచుకోవాలని ప్రముఖ న్యాయవాది అవసరాల దేవి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని ఎర్రవరం గ్రామపంచాయతీలో సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మహిళలు, పిల్లలకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయని, అవి ఎప్పటికప్పుడు కాలాను గుణంగా మారుతున్నాయని అన్నారు. ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బుగతా శివ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మల్లేశ్వరరావు, సుజనా, కార్యదర్శి రామరాజువర్మ, పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

చీటీల పేరుతో ఘరానా మోసం

ప్రజాశక్తి - పెద్దాపురం

చీటీల పేరుతో పలువురి నుంచి సుమారు రూ.2 కోట్ల వసూలు చేసి పరారైన ఘరానా మోసగాడి ఉదంతం శనివారం వెలుగులోకి వచ్చింది. మండలంలోని జి.రాగంపేట గ్రామానికి చెందిన ఎలబండి చక్రపాణి చీటీల పేరుతో పలువురి నుంచి డబ్బు వసూలు చేశాడు. అనంతరం గ్రామాన్ని వదిలి ఏలేశ్వరం పట్టణానికి వెళ్లిపోయాడు. దీంతో అతని నుంచి తమ డబ్బు ఇప్పించాలని ఏలేశ్వరం పలువురు బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ తమ ఆర్థిక అవసరాలు తీరుతాయనే ఆశతో చక్రపాణికి నెలవారి చీటీ వేమన్నారు. సుమారు రూ.2 కోట్ల వరకూ చెల్లించామని, అతను ఉన్నపలంగా ఊరు విడిచిపోయాడని తెలిపారు. చక్రపాణికి గ్రామంలో సొంత ఇల్లు, పొలం ఉన్నందున అతనిని రప్పించి వాటి ద్వారా తమ సొమ్మును రికవరీ చేయాలని ఎస్ఐ మౌనికను కోరారు.

యువకుని దారుణ హత్య

ప్రజాశక్తి - కాకినాడ

ఒక యువతి విషయంలో పోటు చేసుకున్న వివాదం ఒక యువకుని దారుణ హత్యకు దారితీసింది. శనివారం టూ టౌన్ పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం... రూరల్ మండలం ఇంద్రపాలెంలోని సామ్యూల్‌రాజు(17) తల్లి సత్యవేణితో కలిసి నివసిస్తున్నాడు. సెల్‌ఫోన్ షాపులో పని చేస్తున్నాడు. అదేవిధంగా సాంబమూర్తినగర్‌కు చెందిన అభివర్ధన్, మాధవనగర్‌కు చెందిన శ్రీను, మృతుడు సామ్యూల్‌రాజు మంచి స్నేహితులు. గతంలో అభివర్ధన్ ఒక అమ్మాయిని ప్రేమించగా ఆ అమ్మాయి మరోవ్యక్తిని వివాహం చేసుకున్నందుకు రాజు సహకరించాడని అభివర్ధన్, శ్రీనులు రాజుతో తరచూ గొడవలు పెట్టుకునేవారన్నారు. ఇటీవల ఆర్‌టిసి బస్టాండ్ వద్ద రాజుతో వారిద్దరూ గొడవ పడ్డారు. అభివర్ధన్, శ్రీను మృతుడు రాజు గంట సామ్యూల్‌రాజ్‌పై కోపం పెంచుకుని హత్య చేసేందుకు ప్రణాళికను రచించారు. శుక్రవారం రాత్రి శామ్యూల్ రాజును చీడీల పోర ఇసుక డంపింగ్ యార్డ్ వద్ద మద్యం సేవించేందుకు పిలిచారు. మద్యం సేవిస్తూ బీర్ బాటిల్స్‌ను బద్దలు కొట్టి సామ్యూల్‌రాజు పీకను వారిద్దరూ కోసి హత్య చేశారు. శుక్రవారం రాత్రి ఎంతకూ రాజు ఇంటికి రాకపోవడంతో తల్లి అతని సెల్‌ఫోన్‌కు ఫోన్ చేసింది. అయితే ఫోన్ స్విచ్ ఆఫ్ అయింది. ఈ నేపథ్యంలోనే శనివారం ఉదయం చీడీల పోర వద్ద రక్తమడుగులో రాజు ఉండడాన్ని గమనించిన తల్లి సత్యవేణి పోలీసులకు ఫిర్యాదు చేసింది. తన ఇంటి నుంచి శుక్రవారం రాత్రి అభివర్ధన్, శ్రీను తన బిడ్డ రాజును తీసుకెళ్లినట్లు పోలీసులకు తెలిపింది. దీంతో టూ టౌన్ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమ బాణసంచా తయారీదారులకు రిమాండ్

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు గ్రామ శివారు చిక్కాల రోడ్డులో అనుమతి లేకుండా బాణాసంచాను పెద్ద ఎత్తున్ తయారు చేయడానికి సిద్ధపడుతున్న వారిని ఎస్ఐ కె.నరేంద్ర సిబ్బంది దాడి చేసిన బాణసంచాను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో అరెస్టు చేసిన మట్టా శివనారాయణ, ఆతుకూరి వేణుగోపాలకృష్ణ, దొనక మురళి, పల్లెల రవికుమార్, పోకనాటి సూరిబాబును నిడదవోలు కోర్టుకు రిమాండ్ నిమిత్తం తరలించినట్లు తెలిపారు. వారికి 15 రోజులు రిమాండ్ విధించారని తెలిపారు.

చోరీల కేసులో ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి - గోకవరం

గోకవరం డ్రైవర్స్ కాలనీలో చోరీలకు పాల్పడుతున్న మేకల అనిల్ కుమార్, గారాడ నితిన్‌ను అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం రాజమహేంద్రవరం కోర్టుకు తరలించినట్లు ఎస్ఐ పవన్ కుమార్ తెలిపారు. మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై రౌడీ షీట్లు తెరుస్తామని ఎస్ఐ హెచ్చరించారు.

కనీస మద్దతు ధరకే విక్రయించాలి

ప్రజాశక్తి - గండేపల్లి

రైతులు కనీస మద్దతు ధరకే పంటను విక్రయించాలని జగ్గంపేట వ్యవసాయ అధికారి జి.శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు సిబ్బందికి, గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు, కస్టోడియన్ అధికారులకు, రైస్ మిల్లర్లకు, సొసైటీ సిఇఒలకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రైతు తన పంటను కనీస మద్దతు ధర కన్నా తక్కువకు అమ్ముకోవాల్సిన అవసరం లేదని అన్నారు. ఆర్‌ఎస్‌కెలలో ధాన్యం కొనుగోలు సిబ్బంది రైతుకు తమ ధాన్యం అమ్ముకొనేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకొని కొనుగోలుకు సంసిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ తహశీల్దార్ శ్రీనివాస్, సివిల్ సప్లయి ఎజిఎం కె.భానుప్రియ, మండల వ్యవసాయ అధికారి జె.లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

బాణసంచా దుకాణాలకు అనుమతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలో 63 బాణసంచా దుకాణాలకు అనుమతులు మంజూరు చేసినట్లు తహశీల్దార్ పి.త్రినాధరావు తెలిపారు. సుంకరపాలెంలో 38, నీలపల్లిలో 13, తాళ్లరేవులో 9, జి.వేమవరంలో 3 దుకాణాలకు అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. సుంకరపాలెంలోని రవి జూనియర్ కళాశాల ప్రాంతంలో ఉన్న బహిరంగ ప్రదేశంలో మాత్రమే దుకాణాలు ఏర్పాటు చేయాలని అన్నారు. జనావాసాలు, రద్దీ ప్రదేశాల్లో దుకాణాలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

జిఎస్‌టి తగ్గింపుపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - జగ్గంపేట

రవాణా శాఖ అధ్వర్యంలో శనివారం జిఎస్‌టి తగ్గింపుపై అవగాహనా ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో రవాణాశాఖ ఇన్‌స్పెక్టర్ కాశీ విశ్వేశ్వరరావు జిఎస్‌టి తగ్గింపుతో ప్రజలకు జరిగే మేలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హీరో షోరూం ప్రతినిధి వెలమర్తి సూర్యచంద్ర రమేష్, నక్కిన దొరబాబు, హోండా షోరూం ప్రతినిధి రొంగల వెంకటరమణ, సుజుకి ప్రతినిధి పి.శ్రీనివాస్, టివిఎస్ ప్రతినిధి శ్రీధర్, బజాజ్ ప్రతినిధి రామకృష్ణ, లంక వసంత్, గెద్ద దుర్గాప్రసాద్, స్వామి, రాము, వెంకట రమణ పాల్గొన్నారు.

అనుబంధ కమిటీల్లో పలువురి నియామకం

ప్రజాశక్తి - గొల్లప్రోలు

వైసిపి అనుబంధ కమిటీలకు పలువురిని నియమించినట్లు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వంగ గీత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా యువజన విభాగం కార్యదర్శిగా పట్టణానికి చెందిన మొండి శివరామకృష్ణ, బిసి సెల్ ప్రధాన కార్యదర్శిగా గంట అప్పలస్వామి, గొల్లప్రోలు పట్టణ అధ్యక్షుడిగా మైనం రాజా, మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షులుగా మండలంలోని చెందుర్తి గ్రామానికి చెందిన బత్తిన మంగను నియమించినట్లు ఆమె తెలిపారు. పార్టీ శ్రేణులు నూతన నాయకత్వానికి అభినందనలు తెలిపారు.

పలుచోట్ల స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు

జిల్లాలోని పలు మండలాల్లో శనివారం స్వచ్ఛంధ్రా కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. అవగాహన ర్యాలీ, మానవహారాలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు జరిగాయి.

ప్రజాశక్తి - యంత్రాంగం

కాకినాడ కలెక్టరేట్‌లో స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టరేట్ ఎఒ ఎస్.రామ్మోహన్‌రావు సిబ్బందితో మానవహారం నిర్వహించి, స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో వికాస పీడీ కె.లచ్చారావు, కలెక్టరేట్‌లోని వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. **తాళ్లరేవు** మండలంలోని పటవల జెడ్‌పి హైస్కూల్లో డిఇఒ పి.రమేష్ అధ్యక్షతన స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ మనీషా పాల్గొని మాట్లాడారు. తొలుత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం పలు అంశాలలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఇఒ రామ్‌గోపాల్, సర్పంచ్ పినపోతు చిన కామేశ్వరరావు, ఎస్ఎంసి ఛైర్మన్ మేడిశెట్టి శివప్రసాద్, నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **సామర్లకోట** స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ఎకో క్లబ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. అనంతరం విద్యార్థులు అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం తోటకూర సాయిరామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **కరప** స్థానిక పంచాయతీలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిడిఒ సలాది వెంకట శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శి నిర్మలదేవి ఆధ్వర్యంలో దుర్గమ్మ సెంటర్లో మానవహారం, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పినిశెట్టి వీరభద్రరావు, జనసేన నాయకులు ముద్రగడ రమేష్, యాళ్ల వీర వెంకట సత్యనారాయణ, పేపకాయల పవన్‌కుమార్, పేకేటి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ప్రత్తిపాడులో గిరిబాబు పర్యటన

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మండలంలోని ఒమ్మంగి, ఉత్తర కంచి గ్రామాల్లో వైసిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పర్యటించారు. ఉత్తరకంచి గ్రామానికి చెందిన తండ్రి కొడుకులు కందా నరసింహమూర్తి, కంద ఇటీవల మృతి చెందారు. దీంతో ఆయన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి నాని, గొల్లపల్లి దొరబాబు, కొప్పన గంగారావు, కందా మాణిక్యం, రాసంశెట్టి రంగా, దేవా లక్ష్మణ్ పాల్గొన్నారు.

రూ.2.22 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తిరుపతిలో ఉన్న శృంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం ఒకరోజు వివిధ రూపాల్లో రూ.2.22 లక్షల ఆదా యం వచ్చిందని ఆలయ కార్యనిర్వాహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. వివిధ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.1,47,150, అన్నదాన విరాళాల ద్వారా రూ.54,035, కేశ ఖండన ద్వారా రూ. 4,240, తులాభారం ద్వారా రూ.50, లడ్డూ ప్రసా దం ద్వారా రూ.16,845, కానుకుల ద్వారా రూ.101 వెరసి రూ.2,22,421 ఆదాయం వచ్చిందన్నారు. ఈ సందర్భంగా యాత్రికులకు ఉదయం పులిహోర, మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు, అధికారులు, స్వచ్ఛంధ సేవా సంస్థ ప్రతినిదులు పాల్గొన్నారు.

వైసిపి మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలుగా అనంతలక్ష్మి

ప్రజాశక్తి - పెద్దాపురం

వైసిపి మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలుగా మండలంలోని కట్టమూరుకు చెందిన ఏలేటి అనంతలక్ష్మి నియమితు లయ్యారు. ఈ మేరకు వైసిపి జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. పెద్దాపురం నియోజవర్గ కో-ఆర్డినేటర్ దవులూరి దొరబాబు ఆశిస్సులతో ఈ నియామకం జరిగిందని అనంతలక్ష్మి తెలిపారు. అలాగే సామర్లకోట మండలం మలకల సత్యవేణి కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఏలేటి అనంతలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో వైసిపి బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా అనంతలక్ష్మి, సత్యవేణిలను పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు అభినందించారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్, పిఠాపురం

అంగన్‌వాడీ కేంద్రాల్లో దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఎంఎల్‌ఎ పంతం నానాజీ అన్నారు. శనివారం రూరల్ మండలం రమణయ్యపేట కమ్యూనిటీ హాలులో అంతర్జాతీయ బాలికల వారోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా బలవర్ధకమైన పౌష్టికాహారం అందించడంతో శిశు మరణాలు తగ్గాయన్నారు. తల్లుల పోషణ స్థాయి మెరుగు పడటంతో తక్కువ బరువుతో పుట్టే పిల్లల సంఖ్య బాగా తగ్గిందన్నారు. బాలికలతో అవగాహన ర్యాలీ నిర్వమించారు. సిడిపిఒ కార్యాలయం వద్ద మొక్కలు నాటారు. వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ సిహెచ్.లక్ష్మి, ఎంపిడిఒ పి.సతీష్, ఎంపిపి ఎన్. అనంతలక్ష్మి, నాయకులు రంబాల వెంకటేశ్వరరావు, అడబాల రత్నప్రసాద్, జిల్లా బాలల సంక్షేమ అధికారి సిహెచ్.వెంకట్రావు, పుల్లా శ్రీరాములు, తాటికాయల వీరబాబు పాల్గొన్నారు. అలాగే ఐసిడిఎస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలోనూ ఎంఎల్‌ఎ పంతం నానాజీ పాల్గొని మాట్లాడారు. అలాగే పిఠాపురం ఐసిడిఎస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ సిహెచ్ఎస్‌కె.దుర్గాదేవి, ఎంఇఒ జి.శ్యాంబాబు, వైద్యులు వై వినయ్, సిహెచ్.వరలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ పీడీ బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు, విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస, బలవంతపు బాల్య వివాహం, వివక్షతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలల పరిరక్షణ విభాగం జిల్లా కౌన్సిలర్ బి.దుర్గారాణి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు అరుణశ్రీ, ప్రభావతి, పాల్గొన్నారు.

బ్రోచర్‌ను కలెక్టర్‌కు అందజేస్తున్న రవిచంద్ర, శ్రీనివాస్

ఫిబ్రవరిలో గోల్డ్ కప్ హాకీ పోటీలు

ప్రజాశక్తి - కాకినాడ

వచ్చే ఏడాది ఫిబ్రవరి 4 నుంచి 14వ తేదీ వరకూ ఫస్ట్ కోకనాడ గోల్డ్ కప్ హాకీ ఇండియా ఛాంపియన్‌షిప్ -2026 పోటీలు కాకినాడలో నిర్వహించనున్నారు. శనివారం కలెక్టరేట్‌లో ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ షాన్‌మోహన్‌కు కాకినాడ కోస్టల్ స్పోర్ట్స్ ఫౌండర్ రవిచంద్ర, జిల్లా క్రీడా అధికారి శ్రీనివాస్‌కుమార్ బ్రోచర్‌ను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీల్లో 12 పురుషుల జట్లు, 6 మహిళల జట్లు పాల్గొంటాయని అన్నారు. అంతర్జాతీయ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు వారి యొక్క ప్రభుత్వ విభాగాల పక్షాన పాల్గొంటారని తెలిపారు. గోల్డ్ కప్ పోటీలు కాకినాడలో జరగడం ఇదే ప్రథమం కాబోతుందన్నారు.

ఆశాజనకంగా వరి సాగు

ప్రజాశక్తి - పెద్దాపురం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో సార్వా వరి ఆశాజనకంగా ఉందని స్థానిక వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ ఎం.రామభద్రరాజు అన్నారు. శనివారం స్థానిక వ్యవసాయ పరిశోధన స్థానంలో శాస్త్రవేత్తలు, అధికారులు, రైతులతో నిర్వహించిన 'శిక్షణ-సందర్శన' కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. వరి పంట పొట్ట దశలో ఉన్నప్పుడు దోమ, ఎండాకు, పొడ తెగులు ఉధృతి పట్ల రైతులు, అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సమగ్ర సస్యరక్షణ పద్ధతులు చేపట్టడం ద్వారా సార్వా వరిలో అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. రాబోయే నెల రోజులలో వివిధ పంటలకు సంబంధించి చేపట్టవలసిన వ్యవసాయ కార్యక్రమాలను వివరించారు. తూర్పు గోదావరి జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ చల్లా వెంకట నరసింహారావు, ఉద్యానవన పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ సునీత మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాలకు చెందిన వ్యవసాయ అధికారులు ఎస్.జయ రామలక్ష్మి, రామారావు, శ్రీనివాసరెడ్డి, సిహెచ్. శ్రీనివాస్, గౌతమ్, ఎన్.దైవకుమార్, టివి.సిరిల్, డాక్టర్ ఎఎస్ఆర్.శర్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE IV ADDITIONAL DISTRICT JUDGE : KAKINADA
O.S.No. 45 Of 2019

Between :
Cherukuri Venkateswara Rao ..Plaintiff
and
1.Bojja Durga and Others ...Defendant's

2nd Defendant: Beri Vijaya Babu, S/o. Apparao, age 55 years, Employee, D.No.64-35-143, Rajamahendravaram.

పై నెంబరు దావాలో మీరు 2వ ప్రతివాది అయ్యివున్నారు. మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబర్ దావా **ది. 10-11-2025 సం॥రం తేదీన** వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై తేదీన పైన తెలిపిన కోర్టులో **ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల పై దావా తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

MVJR ASSOCIATES,
BINDU SREE VEMURI, Advocates
D.No.70-7-16/9, T.S.R.Nagar, Road No.2, Beside Alayam Homes, Kakinada-5
Cell: 9491624206, 9346677673

In the Court of the V Addl. District Judge, Rajamahendravaram
G.O.P. No. 108/2025

(In the matter of Minors namely 1) Kudupudi Akshaya and 2) Kudupudi Sukumar, Children of Kudupudi Yuda Kumar, residents of D.No. 12-198, Vemagiri, Kadiyam Mandal, E.G.District)

Between:
Kudupudi Baby ...Petitioner
AND
Nil ...Respondents

పై నంబరులో 1) కుడుపూడి అక్షయ మరియు 2) కుడుపూడి సుకుమార్, ఇరువురు మైనరు అయినందున వారి తల్లిగారైన కుడుపూడి బేబి (పిటిషనర్) గారిని గార్డియన్‌గా అపాయింటు చేసి వేమగిరి గ్రామంలో ఆర్.ఎస్. నెం. 400/3 లో య. 1.78 సెంట్లులో దక్షిణం వైపు 0.59 సెంట్లులో 0.20 సెంట్లు అమ్మి మైనర్స్ తాలూకు బాగోగులు అనగా చదువు, పోషణ మరియు అభివృద్ధి నిమిత్తం అమ్ముటకు అనుమతి కోరుతూ పై కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. అందుకు ఎవరికైనా అభ్యంతరాలు ఉన్న యెడల పై కోర్టులో వాయిదా రోజు అనగా **ది. 10-11-2025వ తేదీన ఉదయం 10.30 గం॥లకు** స్వయంగా గాని, వకీలు గారి ద్వారా గాని హాజరు అయి అభ్యంతరములు తెలుపుకొనవలెను.

సిహెచ్.వి.ప్రసాద్
జి.ఎస్.ఎస్.శ్రీనివాస్
పిటిషనర్ తరపు అడ్వకేట్స్
రాజమండ్రి

CHANGE OF NAME

I, BHIMAVARAPU MANASA, W/o. Bhimavarapu Aruna Kumar, D.No. 11-4-78, Bridgepeta, Kovvur, W.G.Distrct, A.P., PIN: 534350. I have changed my name from **SEELAM MANASA** (Old Name) to **BHIMAVARAPU MANASA** (New Name). Hence forth Iam being called **BHIMAVARAPU MANASA,** W/o. Bhimavarapu Aruna Kumar, for all purpose.

పాసుపోర్టు పడిపోయినది

డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, రావులపాలెం మండలం, పొడగట్లపల్లి గ్రామానికి చెందిన గండి సత్యనారాయణ గారి కుమారుడు చిన శ్రీనివాస్ అను నేను ది. 13-10-2025 సం॥రం తేదీన నా పాసుపోర్టును నెం **M 3997722** తీసుకుని పొడగట్లపల్లి సెంటరులో జిరాక్సు తీయించి ఇంటికి వెళ్లుచుండగా మార్గ మధ్యలో నా పాసుపోర్ట్ ఒరిజినల్ ఎక్కడో పడిపోయినది. నా పాసుపోర్టు కొరకు చుట్టు ప్రక్కల అంతా వెతికిన దొరకలేదు. దొరికిన యెడల కింది అడ్రస్‌కు ఇవ్వగలరు.

గండి చిన శ్రీనివాస్
పొడగట్లపల్లి గ్రామం, రావులపాలెం మండలం,
డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్ : 98669 51513

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

నా క్లయింటు రాజమహేంద్రవరం మోడల్ కాలనీ, డో.నెం. 85-52-14 కాపురస్తుడు లేటు **అలవల వేంకటేశ్వర్లు గారి కుమారుడు అలవల లక్ష్మీనారాయణ** నాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు తన ఇంటి డోర్ నెం. 85-52-14 వద్ద నుండి ఒరిజినల్ డాక్యుమెంట్స్ కలర్ జిరాక్స్ తీసుకునే నిమిత్తం **ఒరిజినల్ డాక్యుమెంట్స్ నెం. 4302/1984, Dt.25-05-1984, SRO,** రాజమండ్రి, ఒరిజినల్ మరియు లే-అవుటు ప్లాను సదరు దస్తావేజు మా క్లయింటు తండ్రి గారికి పేరున రిజిస్ట్రీ కాబడియున్నది. మరియు డాక్యుమెంట్ నెం.2 **దస్తావేజు నెం. 8014/1984, Dt.06-08-1984, SRO,** రాజమండ్రి, ఒరిజినల్ దస్తావేజు మరియు లే-అవుటు ప్లాను మా క్లయింటు తల్లి గారి పేరున రిజిస్ట్రీ కాబడియున్న దస్తావేజులు తన టూ వీలర్ మోటార్ వెహికల్‌పై **దివి. 10-10-2025 సం॥ తేదీన ఉదయం సుమారు 11 గంటలకు** కలర్ జిరాక్స్ తీయు నిమిత్తం ప్రకాష్‌నగర్ రాజమండ్రిలో గల కలర్ జిరాక్స్ షాపునకు చేరేసరికి మా క్లయింటు తాలూకు ఒరిజినల్ దస్తావేజులు కవర్ దారిలో పడిపోయినవి. ఎంత వెతికిన నా క్లయింటుకు దొరకలేదు.

కావున ఈ ప్రకటన వెలువడిన రెండు రోజులలోగా మా క్లయింటుకు ఎవరైన అందజేసినచో తగిన బహుమతిని పొందగలరు. తదుపరి క్లయిములు ఏమియును చెల్లనేరవు

నా క్లయింటు ఫోన్: 9299951011

B.A.H.S.కృష్ణ, అడ్వకేట్
డో.నెం.17-24-2, సీతంపేట
రాజమండ్రి, సెల్: 9603748086

పాస్‌పోర్ట్ పడిపోయినది

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అంబాజీపేట మండలం, పుల్లేటికుర్రు గ్రామం, చినలంక కాలనీకి చెందిన బుడితి విఘ్నేశ్వరి భర్త: ఈశ్వరరావు పాస్‌పోర్ట్ పడిపోయినది. పాస్‌పోర్ట్ నెం. **V6076586** ది. 08-10-2025వ తేదీన చినలంక కాలనీ ఇంటి వద్ద నుండి పుల్లేటికుర్రు సెంటర్ కు జిరాక్స్ వెళ్తున్న సమయంలో మార్గమధ్యంలో నా పాస్ పోర్టు పడిపోయినది. దొరికిన వారు ఈక్రింద అడ్రస్‌కు అందజేయగలరు.

అడ్రస్: **బుడితి విఘ్నేశ్వరి**
భర్త: ఈశ్వరరావు, చినలంక కాలనీ
డో.నెం. 1-70, పుల్లేటికుర్రు గ్రామం,
అంబాజీపేట మండలం
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్ : 9848159204

సర్టిఫికెట్స్ పడిపోయినవి

కాకినాడ జిల్లా, తొండంగి మండలం, కొత్త చోడిపల్లిపేట గ్రామానికి చెందిన కొవిరి అను, D/o. బొబ్బిలి అను నేను దానవాయిపేట నుండి కొత్త చోడిపల్లిపేట బస్సులో ప్రయాణం చేస్తుండగా నా యొక్క ఒరిజినల్ ఇంటర్‌మీడియట్ సర్టిఫికెట్స్ నెం. **1703155689** గల బ్యాగ్ మార్గం మధ్యలో పడిపోయినవి. ఎవరికైన దొరికిన యెడల ఈక్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

నా అడ్రస్:
కొవిరి అను, D/o. బొబ్బిలి
కొత్తచోడిపల్లిపేట,
కొత్త పెరుమాళ్ళపురం పంచాయతీ,
తొండంగి మండలం, కాకినాడ జిల్లా
సెల్: 7207836566

పుట్టినరోజు ధ్రువీకరణ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నేను కొయ్యలమూడి వీర వెంకట శేషాద్రి శేఖర్‌బాబు, తండ్రి: రామన్న, తల్లి: మునికాంతం, ఇంటి నెంబరు: 1-87, ఆరికిరేవుల, కొవ్వూరు మండలం, తూర్పుగోదావరి జిల్లా చెందిన దంపతులకు పుట్టిన తేదీ. 21-08-1965 సం॥లో 4వ కుమారుడుగా జన్మించినారు. ఈ తేదీన నాయొక్క స్కూల్ స్టడీ సర్టిఫికెట్ ననుసరించి ధ్రువీకరించబడినది. కావున నా జనన తేదీ ధ్రువీకరణపై ఎవరికైన ఏవిధమైన అభ్యంతరాలు ఉన్న నేటి నుండి 7 రోజులు లోపుగా కొవ్వూరు ఆర్డీవో, కొవ్వూరు మండలం తహశీల్దార్, ఆరికిరేవుల గ్రామపంచాయతీకి గాని తెలియచేయగలరు.

కొయ్యలమూడి వీర వెంకట శేషాద్రి శేఖర్‌బాబు
తండ్రి: రామన్న, డో.నెం. 1-87, ఆరికిరేవుల గ్రామం
కొవ్వూరు మండలం, తూర్పుగోదావరి జిల్లా
సెల్: 7729030045

పుట్టినరోజు ధ్రువీకరణ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నేను నిమ్మల వీర రాఘవులు, తండ్రి: సుబ్బారావు, తల్లి: రామలక్ష్మి, ఇంటి నెంబరు: 2-199, ఆరికిరేవుల, కొవ్వూరు మండలం, తూర్పుగోదావరి జిల్లా చెందిన దంపతులకు పుట్టిన తేది. 15-07-1967 సం॥లో మొదటి కుమారుడుగా జన్మించినారు. ఈ తేదీన నాయొక్క స్కూల్ స్టడీ సర్టిఫికెట్ ననుసరించి ధ్రువీకరించబడినది. కావున నా జనన తేదీ ధ్రువీకరణపై ఎవరికైన ఏవిధమైన అభ్యంతరాలు ఉన్న నేటి నుండి 7 రోజులు లోపుగా కొవ్వూరు ఆర్డీవో, కొవ్వూరు మండలం తహశీల్దార్, ఆరికిరేవుల గ్రామపంచాయతీకి గాని తెలియచేయగలరు.

నిమ్మల వీర రాఘవులు
తండ్రి: సుబ్బారావు, డో.నెం. 2-199,
ఆరికిరేవుల గ్రామం, కొవ్వూరు మండలం,
తూ॥గో॥జిల్లా, సెల్: 9951965436

BEFORE THE HONOURABLE MOTOR VEHICLE ACCIDENT CLAIMS TRIBUNAL [IN THE COURT OF THE HONOURABLE 13TH ADDL.DISTRICT COURT: NARASARAO PET, PALNADU (DT); ANDHRA PRADESH
MVOP: 78/2023

BETWEEN
Marella Hari Krishna Chowdary...Petitioner
V/s.
1. Bikkana Jahnavi Chowdary,
2. The Oriental Insurance Co. Ltd., Rep. by its Divisional Manager,
3. Jitendra.
4. Makkena sowjanya
..Respondents.. 1 to 4.....

R1..Bikkana JAhanavi Chowdry, W/o Srinivas, Door No. 4-154, Tatipaka, Rajole Mandal, East Godavari Dist.533242, Mobil No. 7702022208.

In The above number MVOP: 78/2023 your are the Respondent No.1. Even Though the Honorable court sent the notice to you, You wantonly avoid to take notice. Hence, as per the Paper Publication what I am telling to you the above case stands Posted to for your appearance on 13-11-2025. Hence, on that day at about 10:30 AM you should appear before the Honourable court personally or through your Advocate for filing your objections, otherwise the Honourable court will decide The above insurance matter against your absence.

(As per the Orders of the Hon'ble Court)
Date of adjournment: 13-11-2025

K. Sangameswararao,
Petitioner Advocate,
Off: Near Municipal Office, NRT Center, Chilakaluripet-522 616, Palnadu Distict.
Mobile No.9912281014

ప్రతికా ప్రకటన

మహారాజశ్రీ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) అనపర్తి వారి కోర్టులో
I.A.No. 663/2025 in I.A.No. 253/2019 in O.S.No. 170/2019

Between:
కురెళ్ళ రామలింగేశ్వరరావు ...పిటిషనర్/ప్రతివాది
మరియు
చిర్ల శ్రీనివాస రెడ్డి వగైరాలు ...రెస్పాండెంట్స్/వాదులు

మొదటి రెస్పాండెంట్/వాది:
చిర్ల శ్రీనివాస రెడ్డి, S/o. వెంకట రెడ్డి, డోర్ నెం. 5-85, భవాని నగర్, వెంకటరత్నపురం, అనపర్తి, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా.

రెండవ రెస్పాండెంట్/వాది:
వెలగల రాజా రెడ్డి, S/o. హరి గోపాల రెడ్డి, డోర్ నెం. 3-566/14, సాయిరాం రెసిడెన్సి, బాబా నగర్, అనపర్తి, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా.

Section151 of C.P.C. ప్రకారం reopen the I.A.No. 253/2019 Notice

పై నెంబరు గ్రంధంలో మొదటి రెస్పాండెంట్/వాది అయిన చిర్ల శ్రీనివాస రెడ్డి మరియు రెండవ రెస్పాండెంట్/వాది వెలగల రాజా రెడ్డి గార్లు శ్రీయుత కోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటీసులు పంపినను తీసుకొనక, అందుకొనక కాలయాపన చేయుచున్నారని, దానిపై శ్రీయుత కోర్టువారు పేపరు ప్రకటన అనుమతి మంజూరు చేసియున్నారు. శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం **ది. 29-10-2025** తేదికి వాయిదా అయి వున్నది. కావున మొదటి రెస్పాండెంట్/వాది అయిన చిర్ల శ్రీనివాస రెడ్డి మరియు రెండవ రెస్పాండెంట్/వాది వెలగల రాజా రెడ్డి గార్లు **ది. 29-10-2025 తేదిన ఉదయం గం. 10-30 ని॥లకు** తమ అభ్యంతరములు స్వయంగా గాని, తమ అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీయుత కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియచేసుకొనవలెను. లేనియడల సదరు మొదటి రెస్పాండెంట్/వాది అయిన చిర్ల శ్రీనివాస రెడ్డి మరియు రెండవ రెస్పాండెంట్/వాది వెలగల రాజా రెడ్డి గార్లను పరోక్షమున తీర్మానించబడును అని ఇందుమూలముగా తెలియచేయబడినది.

వి. మోహనరావు
అనపర్తి పిటిషనర్/ప్రతివాది తరపు అడ్వకేట్
ది. 19-10-2025 సెల్ నెం: 99498 24687

మహారాజశ్రీ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గారి కోర్టు : నంద్యాల
E.A.No. 325/2024 in EP No. O.S. No: 83/2014

1.వాకా రాంప్రసాద్ పోతి వారసులు
2.వాకా పద్మావతి
3.వాకా రాజా వినయ్ కుమార్.
.....అర్జీదార్లు/ డి.హెచ్.ఆర్

V/S

ఇనమంపూడి లలిత ప్రసాదు తండ్రి సర్వేశ్వరరావు ఇంటి నెంబర్ 66-1-5 1 వెంకటపుర రామదాసు పేట, రాజమండ్రి టౌన్, తూర్పుగోదావరి జిల్లా.
...రెస్పాండంట్ /జె.డి.ఆర్

పై అర్జీలో రెస్పాండెంట్ కు U/S 5 ఆఫ్ లిమిటేషన్ యాక్ట్ నోటీస్

పై తెలిపిన రెండవ అర్జీదారుకు భర్త, మూడవ అర్జీదారుకు తండ్రి అయిన పోతి వాకా రాంప్రసాద్ బతికి ఉన్న కాలంలో రెస్పాండెంట్ అయిన నీ పైన నంద్యాల ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టులో O.S 83/2014 దావాను స్పెసిఫిక్ పెర్ఫార్మెన్స్ కింద దావా దాఖలు చేసి డిగ్రీ పొంది ఉంటున్నాడు. సదరు వాకా రాంప్రసాద్ బ్రతికివున్న కాలంలో అనారోగ్య కారణంగా అమలు అర్జీదాఖాలు చేసి ఉండలేదు. అతని వారసులు రెండవ మరియు మూడవ అర్జీదారులు అమలు వారసులుగా అమలు అర్జీదాఖలు చేయుటకు వారసులకు 972 రోజులు ఆలస్యం అయినది సదరు ఆలస్యం 972 రోజులు మన్నించి అమలు అర్జీ దాఖలు కు అనుమతించవలెనని పై నంబరు అర్జీ E.A. No. 325/2024 అర్జిదారులు దాఖలు చేసి ఉంటున్నారు. సదరు నెంబరు అర్జీలో ఎన్నిమార్లు నోటీసులు పంపించిననూ మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకోనందున ఈ పేపర్ ప్రకటన ద్వారా నోటీసులు జారీ చేసి ఉన్నారు కావున పైకోర్టులో 03-11-2025 తేదిన ఉదయం 10:30 గం. కాలములో పైన తెలిపిన కోర్టులో స్వయంగా కానీ ఒకీలు ద్వారా కాని హాజరు అయి ఏవేని ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోనవలయును. అట్లు లేని యెడల మీ పరోక్షమున అర్జీ తీర్మానించబడునని ఇందు మూలంగా తెలుయజేయడమైనది.

(కోర్టువారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది. 03-11-2025

ఇట్లు
K. **సుధాంసు రెడ్డి,**
డి.హెచ్.ఆర్ అడ్వకేట్, నంద్యాల,
Cell. 6302828849.

ప్రతికా ప్రకటన

మహారాజశ్రీ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) అనపర్తి వారి కోర్టులో
I.A.No. 662/2025 in O.S.No. 170/2019

Between:
కురెళ్ళ రామలింగేశ్వరరావు ...పిటిషనర్/ప్రతివాది
మరియు
చిర్ల శ్రీనివాస రెడ్డి వగైరాలు ...రెస్పాండెంట్స్/వాదులు

మొదటి రెస్పాండెంట్/వాది:
చిర్ల శ్రీనివాస రెడ్డి, S/o. వెంకట రెడ్డి, డోర్ నెం. 5-85, భవాని నగర్, వెంకటరత్నపురం, అనపర్తి, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా.

రెండవ రెస్పాండెంట్/వాది:
వెలగల రాజా రెడ్డి, S/o. హరి గోపాల రెడ్డి, డోర్ నెం. 3-566/14, సాయిరాం రెసిడెన్సి, బాబా నగర్, అనపర్తి, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా.

Section 5 of Limitation Act ప్రకారం Notice

పై నెంబరు గ్రంధంలో మొదటి రెస్పాండెంట్/వాది అయిన చిర్ల శ్రీనివాస రెడ్డి మరియు రెండవ రెస్పాండెంట్/వాది వెలగల రాజా రెడ్డి గార్లు శ్రీయుత కోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటీసులు పంపినను తీసుకొనక, అందుకొనక కాలయాపన చేయుచున్నారని, దానిపై శ్రీయుత కోర్టువారు పేపరు ప్రకటన అనుమతి మంజూరు చేసియున్నారు. శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం **ది. 29-10-2025** తేదికి వాయిదా అయి వున్నది. కావున మొదటి రెస్పాండెంట్/వాది అయిన చిర్ల శ్రీనివాస రెడ్డి మరియు రెండవ రెస్పాండెంట్/వాది వెలగల రాజా రెడ్డి గార్లు **ది. 29-10-2025 తేదిన ఉదయం గం. 10-30 ని॥లకు** తమ అభ్యంతరములు స్వయంగా గాని, తమ అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీయుత కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియచేసుకొనవలెను. లేనియడల సదరు మొదటి రెస్పాండెంట్/వాది అయిన చిర్ల శ్రీనివాస రెడ్డి మరియు రెండవ రెస్పాండెంట్/వాది వెలగల రాజా రెడ్డి గార్లను పరోక్షమున తీర్మానించబడును అని ఇందుమూలముగా తెలియచేయబడినది.

వి. మోహనరావు
అనపర్తి పిటిషనర్/ప్రతివాది తరపు అడ్వకేట్
ది. 19-10-2025 సెల్ నెం: 99498 24687

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) అమలాపురం వారి కోర్టులో
O.S.No.49/2005

Between:-
ఉంగరాల నారాయణ మూర్తి (డైడ్) వగైరాలు ...వాదులు
మరియు
కొప్పిశెట్టి సత్యనారాయణ (డైడ్) వగైరాలు ...ప్రతివాదులు

To.
8. కొప్పిశెట్టి శ్రీనివాసు, S/o లేటు సత్యనారాయణ, లంకా ఆఫ్ ఠాణేలంక గ్రామం, ముమ్మిడివరం మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

9. భూసారపు అలివేలు W/o. వెంకటేశ్వరరావు, పంచాయితీ దగ్గర, లంకా ఆఫ్ ఠాణేలంక గ్రామం, ముమ్మిడివరం మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

10. నల్లా ఏసమ్మ D/o కొప్పిశెట్టి సత్యనారాయణ పంచాయితీ ఆఫీసు దగ్గర, లంకా ఆఫ్ ఠాణేలంక గ్రామం, ముమ్మిడివరం మండలం, డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.

దావా షెడ్యూలు ఆస్తి వాది పేర డిక్లేర్ చేయమని కోరుచూ మరియు ప్రతివాదుల నుండి స్వాధీనం యిప్పించవలసినదిగా 8, 9, 10 ప్రతివాదులు మరియు యితర ప్రతివాదుల పైన దావా పై కోర్టులో దాఖలుచేయగా సదరు 8, 9, 10 ప్రతివాదులకు కోర్టు ద్వారా సమన్లు అమలు జరగనందున కోర్టు వారు దావా సమన్లు పేపరు ప్రకటన ద్వారా అమలు జరుపుటకు గాను ఉత్తర్వులు యిచ్చియున్నారు. **ది. 30-10-2025 సం॥** తేదీన 8, 9 మరియు 10 ప్రతివాదులు పైన తెల్పిన వారి కోర్టులో ఉదయం **గం॥ 10.30ని॥లకు** స్వయంగా గాని ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలున్న ఎడల తెలియపరచుకొనవలెను.

C.V.సూర్యనారాయణ
వాది తరపు న్యాయవాది
అమలాపురం అమలాపురం
ది.16-10-2025 సెల్.9000706132

ప్రతికా ప్రకటన

మహారాజశ్రీ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) అనపర్తి వారి కోర్టులో
I.A.No. 664/2025 in O.S.No. 170/2019

Between:
కురెళ్ళ రామలింగేశ్వరరావు ...పిటిషనర్/ప్రతివాది
మరియు
చిర్ల శ్రీనివాస రెడ్డి వగైరాలు ...రెస్పాండెంట్స్/వాదులు

మొదటి రెస్పాండెంట్/వాది:
చిర్ల శ్రీనివాస రెడ్డి, S/o. వెంకట రెడ్డి, డోర్ నెం. 5-85, భవాని నగర్, వెంకటరత్నపురం, అనపర్తి, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా.

రెండవ రెస్పాండెంట్/వాది:
వెలగల రాజా రెడ్డి, S/o. హరి గోపాల రెడ్డి, డోర్ నెం. 3-566/14, సాయిరాం రెసిడెన్సి, బాబా నగర్, అనపర్తి, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా.

Order XXI Rule XXVI(i) C.P.C. ప్రకారం to grant stay Notice

పై నెంబరు గ్రంధంలో మొదటి రెస్పాండెంట్/వాది అయిన చిర్ల శ్రీనివాస రెడ్డి మరియు రెండవ రెస్పాండెంట్/వాది వెలగల రాజా రెడ్డి గార్లు శ్రీయుత కోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటీసులు పంపినను తీసుకొనక, అందుకొనక కాలయాపన చేయుచున్నారని, దానిపై శ్రీయుత కోర్టువారు పేపరు ప్రకటన అనుమతి మంజూరు చేసియున్నారు. శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం **ది. 29-10-2025** తేదికి వాయిదా అయి వున్నది. కావున మొదటి రెస్పాండెంట్/వాది అయిన చిర్ల శ్రీనివాస రెడ్డి మరియు రెండవ రెస్పాండెంట్/వాది వెలగల రాజా రెడ్డి గార్లు **ది. 29-10-2025 తేదిన ఉదయం గం. 10-30 ని॥లకు** తమ అభ్యంతరములు స్వయంగా గాని, తమ అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీయుత కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియచేసుకొనవలెను. లేనియడల సదరు మొదటి రెస్పాండెంట్/వాది అయిన చిర్ల శ్రీనివాస రెడ్డి మరియు రెండవ రెస్పాండెంట్/వాది వెలగల రాజా రెడ్డి గార్లను పరోక్షమున తీర్మానించబడును అని ఇందుమూలముగా తెలియచేయబడినది.

వి. మోహనరావు
అనపర్తి పిటిషనర్/ప్రతివాది తరపు అడ్వకేట్
ది. 19-10-2025 సెల్ నెం: 99498 24687

ప్రతికా ప్రకటన

మహారాజశ్రీ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) అనపర్తి వారి కోర్టులో
I.A.No. 661/2025 in O.S.No. 170/2019

Between:
కురెళ్ళ రామలింగేశ్వరరావు ...పిటిషనర్/ప్రతివాది
మరియు
చిర్ల శ్రీనివాస రెడ్డి వగైరాలు ...రెస్పాండెంట్స్/వాదులు

మొదటి రెస్పాండెంట్/వాది:
చిర్ల శ్రీనివాస రెడ్డి, S/o. వెంకట రెడ్డి, డోర్ నెం. 5-85, భవాని నగర్, వెంకటరత్నపురం, అనపర్తి, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా.

రెండవ రెస్పాండెంట్/వాది:
వెలగల రాజా రెడ్డి, S/o. హరి గోపాల రెడ్డి, డోర్ నెం. 3-566/14, సాయిరాం రెసిడెన్సి, బాబా నగర్, అనపర్తి, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా.

Order IX Rule XIII C.P.C. ప్రకారం set-aside decree judgement Notice

పై నెంబరు గ్రంధంలో మొదటి రెస్పాండెంట్/వాది అయిన చిర్ల శ్రీనివాస రెడ్డి మరియు రెండవ రెస్పాండెంట్/వాది వెలగల రాజా రెడ్డి గార్లు శ్రీయుత కోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటీసులు పంపినను తీసుకొనక, అందుకొనక కాలయాపన చేయుచున్నారని, దానిపై శ్రీయుత కోర్టువారు పేపరు ప్రకటన అనుమతి మంజూరు చేసియున్నారు. శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం **ది. 29-10-2025** తేదికి వాయిదా అయి వున్నది. కావున మొదటి రెస్పాండెంట్/వాది అయిన చిర్ల శ్రీనివాస రెడ్డి మరియు రెండవ రెస్పాండెంట్/వాది వెలగల రాజా రెడ్డి గార్లు **ది. 29-10-2025 తేదిన ఉదయం గం. 10-30 ని॥లకు** తమ అభ్యంతరములు స్వయంగా గాని, తమ అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీయుత కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియచేసుకొనవలెను. లేనియడల సదరు మొదటి రెస్పాండెంట్/వాది అయిన చిర్ల శ్రీనివాస రెడ్డి మరియు రెండవ రెస్పాండెంట్/వాది వెలగల రాజా రెడ్డి గార్లను పరోక్షమున తీర్మానించబడును అని ఇందుమూలముగా తెలియచేయబడినది.

వి. మోహనరావు
అనపర్తి పిటిషనర్/ప్రతివాది తరపు అడ్వకేట్
ది. 19-10-2025 సెల్ నెం: 99498 24687